తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

**కరీంనగర్ - నిజామాబాద్**

రాజన్న సిరిసిల్ల　　కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం
24 నవంబర్ 2025

పేజీలు : 8




# తెలంగాణలో ప్రతి మహిళకు సారే..

## ✧మహిళలకు బొట్టు పెట్టీ సారే పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

## ✧39 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ : మంత్రి

**సైదాపూర్ (జనంసాక్షి):**
సైదాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ విశాల సహకార పరపతి సంఘం లో ఆదివారం రోజున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ఉంటుంది ప్రభుత్వం ఆడబిడ్డలందరికి చీరలు పెడుతున్నాం..నాకు అక్కా చెల్లె ఉంది.. గుడికి పోయి దేవుడు పూజ చేస్తే ఎంత ఆశీర్వాదం ఉంటుందో ఆడబిడ్డల ఆశీర్వాదం అంత ఉంటుంది..తెలంగాణ ప్రభుత్వం మీద మీ ఆశీర్వాదం ఉండాలి ధాన్యం కొనుగోలు, సోలార్ ప్లాంట్ , అమ్మ ఆదర్శ పాఠశాలలు ,పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు అన్ని మహిళలతో నడుస్తున్నాయి ఈ చీరలు సిరిసిల్లలో నాణ్యమైన చీరలు తయారు అయ్యాయి..మహిళా సంఘాల ద్వారా 18 సంవత్సరాల పైన ఉన్న ప్రతి మహిళకు మహిళ సంఘాల ద్వారా బొట్టు పెట్టీ చీర అందించాలి.మహిళా సంఘాల్లో సభ్యులు లేని వారు ఇంకా ఉంటే మహిళా సంఘాల్లో చేరాలి..మహిళా సంఘాలు అంటే బ్యాంకులు అప్పులు ఇవ్వడానికి ముందుకు వస్తాయి..ఇటీవల జరిగిన సర్వే లో కొన్ని కుటుంబాలు ఉన్నత స్థితికి కారణం పరిశీలిస్తే డబ్బు ఉన్నవారు ,కులం ఉన్నవారు ఎదగలే.. ఏ ఇంట్లో ఉన్నత చదువులు చదివారో ఆ ఇల్లు ఉన్నత స్థాయికి చేరింది అని సర్వేలో తేలింది.

**మీ పిల్లలను మంచి ఉన్నత చదువులు చదివించాలి**

మీ ఆరోగ్యం బాగుండాలి అని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్ది ప్రతి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ లు ఇచ్చాం.. దానిని వాడాలి వాడకపోతే పాడవుతాయి.హైదరాబాద్ లో ఉన్న ఎంఎన్జె కాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రతి మండలం లో క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారు..కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు చేస్తారు.. ప్రతి మండలానికి ఒక మెడికల్ కాలేజీ ప్రభుత్వం నుండి దత్తత ఇప్పించాం.. వారు వచ్చి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు..

**మీ బిడ్డగా మీ ఆరోగ్యం నా బాధ్యత**

మనం ఎంత స్థోమత ఉన్నా తల్లిగారి నుండి వచ్చే సారే ముఖ్యమైంది.. ప్రభుత్వం నుండి వచ్చే సారే కూడా అలాంటిది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే సైదాపూర్ మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ సైదాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# దేశంలోని కమ్యూనిస్టులంతా ఏకంకావాలి..

○ సీపీఐ వంద సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలి..

○ కార్మిక కుటుంబాల సమ్మేళనంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని..

6లో

# బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి..

6లో

# రెబల్దేవ్‌పల్లి గ్రామంలో విషాదం

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇరుగురాళ్ల రవీందర్ మృతి



**సుల్తానాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) :**
మండలం లోని రెబల్దేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్(38) ఆర్థిక సమస్యలు ముదరడంతో ఆత్మహత్యకు దిగిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచింది. కుటుంబాన్ని పోషించడానికి కూలి పనులు చేస్తూ వచ్చిన ఆదాయం సరిపోకపోవడం, అప్పులు పెరగడం, వాటి వల్ల మానసిక ఒత్తిడి అధికమవడంతో రవీందర్ తీవ్ర నిరాశకు గురైనట్లు బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 11న పురుగుల మందు సేవించడంతో ఆయన పరిస్థితి విషమించింది. వెంటనే బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్‌లోని సాయి కృష్ణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మూడు రోజులు చికిత్స పొందిన అనంతరం పరిస్థితి సంక్లిష్టంగా మారడంతో హైదరాబాదులోని నిమ్స్‌కు పంపి చికిత్స అందించారు. దాదాపు 12 రోజుల పాటు వైద్య పరమైన ప్రయత్నాలు జరిగినప్పటికీ, శనివారం రాత్రి రవీందర్ చికిత్స ఫలించక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్ మరణంతో భార్య, ఇద్దరు చిన్నారులు ఆర్థికంగా, భావోద్వేగంగా దారుణ స్థితిలో మిగిలారు. జీవనాధారాన్ని కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 17గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

○వార్డుల వారిగా రిజర్వేషన్లను ప్రకటించిన మండల పరిషత్ అధికారులు..

○తగ్గిన మూడు బీసీ స్థానాలు..

○కొత్త రిజర్వేషన్లతో జనరల్ లో పెరిగిన మరో మూడు స్థానాలు..



**చిగురుమామిడి నవంబర్ 23 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల సర్పంచ్,వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రభుత్వం శనివారం విడుదల చేసింది.చిగురుమామిడి మండల పరిధి లోని 17గ్రామ పంచాయతీల వార్డుల రిజర్వేషన్లను మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ పార్టీల మండల అధ్యక్షుల సమక్షంలో మండల పరిషత్ అధికారులు రిజర్వేషన్ల పై డ్రా తీసి అందరి సమక్షంలో వెల్లడించారు. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో నిలబడే అభ్యర్థులు కొందరికి అనుకూలంగా రాగా,మరికొందరికి నిరాశను చేకూర్చింది. కొత్త రిజర్వేషన్ల ప్రకారం బీసీ స్థానాల్లో మూడు తగ్గగా, జనరల్ తనలో మూడు పెరిగాయి. చిగురుమామిడి మండలంలో మొత్తం 17గ్రామాల్లో నాలుగు ఎస్సీ రిజర్వేషన్లు, నాలుగు బీసీ రిజర్వేషన్లు, తొమ్మిది నాన్ రిజర్వ్‌డ్‌గా నిర్ణయించారు. వీటిలో పలు గ్రామాల్లో మహిళలకు అవకాశం దక్కింది. ఎస్సీ రిజర్వేషన్ గ్రామాలు ఉల్లంపల్లి (ఎస్సి జనరల్), బొమ్మనపల్లి (ఎస్సి మహిళ),ముదిమాణిక్యం (ఎస్సి జనరల్),ముల్కనూర్ (ఎస్సి మహిళ),బీసీ రిజర్వేషన్ గ్రామాలు రేకొండ (బిసి జనరల్), సీతారాంపూర్

# బ్రిటీష్ విదేశీ వలస వాదులతో కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను

◆ స్వదేశీ జపం చేసే బిజెపి సర్కార్ రద్దు చేయడం కార్మిక వ్యతిరేక చర్య కాదా

◆ ఎన్ డి ఏసర్కారు పునః పరిశీలనకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి

◆ కడారి సునీల్ డిమాండ్



**సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :** ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలను పునః పరిశీలన చేయాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు.బ్రిటిష్ విదేశీ వాదులతో కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసి సంపన్న బడా పారిశ్రామికవేత్తలకు, అనుకూలంగా మార్చడం 8 గంటలు తీసేసి 12 గంటలు. సమ్మె హక్కు. ప్రశ్నించే హక్కు ఉద్యోగ భద్రత హక్కు. కార్మిక వర్గం నిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన హక్కులను హరించి వేయడం పున పరిశీలన చేయాలని ఏఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కేంద్ర ఎన్డీఏ బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేయడం విచిత్రంగా వింత గా ఉందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ పాలన సంపన్న వర్గాలకే అని అర్థం అవుతుందని, కార్మిక వర్గం అర్థం చేసు కుని పోరాటా లకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.



## శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో దుప్పట్లు,పండ్ల పంపిణీ

**సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :** శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి నీ పురస్కరించుకొని ఆదివారం,సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు, డోర్ మ్యాట్లు పంపిణీ చేశారు.పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల వాసవి మాత దేవాలయం లో ముందు గా సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం భజనలు చేయడం నిర్వహించారు. ఆర్యవైశ్య భవన్ నుండి ద్విచక్ర వాహనాల ర్యాలీ తో పోలీస్ స్టేషన్ మీదుగా ఆసుపత్రి వరకు చేరుకోవడం జరిగింది.లాలపల్లి వాస్తవ్యులు క్రీస్తు శేషులు అల్లెంకి సుశీల-భూమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బంధువుల తోపాటు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడు తూ పుట్టపర్తి సాయిబాబా 100వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు... ఆ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్.. సిబ్బంది , ఆర్యవైశ్య సంఘం నాయకులు,సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని

**సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న శ్వేత శ్రీ 69వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలికల విభాగంలో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలిపారు. ఇటీవల మెట్పల్లి మండలం వెల్లుల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు, ఈ నెల 23 నుంచి 25 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగనున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ శ్వేత శ్రీని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ జన జాగరణ అభియాన్ కార్యక్రమం

**సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, పట్టణంలో జన జాగరణ అభియాన్ కార్యక్రమం ప్రారంభమైంది. పట్టణంలోని శ్రీ పెరుకగిద్దె హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, అఖండ భారత్ సాధన లక్ష్యంగా ఆదివారం నగరంలోని ఇంటి ఇంటికి గృహ సంపర్కం నిర్వహిస్తూ కరపత్రాల పంపిణీ చేపట్టారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళీధర్‌తో పాటు, తాత సదానందం, రాకేష్, చారి,పలువురు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## రజక సంఘాలను బలోపేతం చేస్తాం

### రాచకొండ నరేష్ రజక సంఘం జిల్లా అధ్యక్షుడు

**రామడుగు(జనంసాక్షి):** జిల్లా స్థాయితో పాటు,మండల స్థాయిలో రజక సంఘాలను బలోపేతం చేస్తామని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ నరేష్ అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలో మండలంలోని రజక సంఘం ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన రజక సంఘం మండల కమిటీ ఏర్పాటు చేసి, అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన రజక సంఘాల నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటామని తెలిపారు.ఈ అన్ని గ్రామాల్లోని రజక సంఘం నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్,జిల్లా నాయకులు పంతంగి రవి,ఎడవల్లి మల్లేశం,దుర్శెట్టి లక్ష్మీరాజ్యం, దుర్శెట్టి రమేష్, దుర్శెట్టి గోపాల్, పొన్నాల అజయ్, పూసాల రాము, హనుమంతు, వేణు,ఎడవల్లి లక్ష్మణ్, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం కార్పొరేషన్ కార్పొరేషన్ పరిధి కెసిఆర్ కాలనీకి చెందిన గారెపల్లి సంతోష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో( పక్షవాతం) బాధపడుతున్నారు.వైద్య చికిత్స కూడా డబ్బులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని విషయం తెలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆదివారం వైద్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి భరోసాగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ఎలాంటి ఆపద వచ్చిన విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా భరోసాగా నిలుస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి పనిచేస్తానని రాబోయే ఎన్నికలు ఏవి వచ్చిన కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనుముల కళావతి, పర్శ స్వాతి, అల్లి గణేష్, బూరుగు వంశీకృష్ణ,కొండా సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి సింగరేణిలో అధికారుల రిలే నిరాహార దీక్షలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుంచి అధికారులు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నారు.సింగరేణి అధికారుల సమస్యల పరిష్కారానికి ఆదివారం గోదావరిఖనిలోని సిఎంఓఏఐ కార్యాలయంలో అధికారులు పెద్ది నర్సింహులు, సెంట్రల్ జనరల్ సెక్రటరీ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అధికారుల వేతనాల్లో భాగమైన పీఆర్ఓ బకాయిలు గత రెండు సంవత్సరాలుగా చెల్లించని కారణంగా పలు రకాలుగా నిరసనలు చేపట్టామని, యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల బకాయిలు వెంటనే చెల్లించాలని, బకాయిల చెల్లింపులో జరుగుతున్న అసాధారణ ఆలస్యాన్ని నిరసిస్తూ ఆందోళనలు..రిలే నిరాహార దీక్షలు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిర్వహించటానికి నిర్ణయం తీసుకున్నారు.ఇదే విషయమై గతంలో 14 రోజులు బ్లాక్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి ఈ నెల 9వ తారీకున నోటీసు ఇచ్చినప్పటికీ ఈ విషయంలో పురోగతి లేదని..ఆందోళనలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో బి.మల్లేష్, కె.వెంకటేశ్వర్‌రెడ్డి, పంతుల,సంజీవ్, ఎస్ఆర్పీ-1, ఆర్జీ-2,ఎస్టీపీపీ ఏరియాల అధ్యక్షులు కె.మల్లేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్,అంజయ్య, జక్కారెడ్డి,శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆన్‌లైన్‌లో సెంట్రల్ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతిగౌడ్, వెంకటాచారి, నర్సింహరావు,యస్.రమేష్,శివ ప్రసాద్, కోలా శ్రీనివాస్, మదన్‌నాయక్, చిల్క శ్రీనివాస్, కార్పొరేట్, కొత్తగూడెం, భూపాలపల్లి, మందమర్రి,ఇల్లందు,ఆర్జీ-3, మణుగూరు,బెల్లంపల్లి ఏరియాల అధ్యక్ష,కార్యదర్శులు ఇతర ప్రతినిధులు పాల్గొని తీర్మానించారు.ఈ నెల 30 తారీకు వరకు కొనసాగించి అప్పటికి ఏ నిర్ణయం తీసుకోకుంటే డిసెంబర్ 1 నుంచి నోటీస్‌లో తెలిపినట్టుగా వర్క్ టు రూల్ చేపట్టనున్నట్టు తెలిపారు.



# గృహ సంపర్క అభియాన్ లో పాల్గొందాం..

## ప్రతి ఇంటికి ఆర్ఎస్ఎస్..
## పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్..

**చిగురుమామిడి నవంబర్ 23 (జనంసాక్షి):** గత 100సంవత్సరాలుగ 'సమాజ పరివర్తన' అనే ఈ మహాయజ్ఞాన్ని,నిరంతరాయంగా కొనసాగి స్తోందని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం,దేశం ముందుకు వచ్చే అన్ని సమస్యలు,సవాళ్ళకు పరిష్కారం కనుగొనడం,సమాజంలో శాశ్వత పరివర్తన తీసుకురావడం కోసం సమాజ వ్యవస్థలను కాలానుగుణంగా నిర్మించడం,ఇది సంఘకార్యములో మలిదశ,కానీ మన దేశం చాలా విశాలమైనదని పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఒకే సంస్థ ఇంత పెద్ద సమాజంలో శాశ్వత పరివర్తన తీసుకురాలేదని,దీనికై అందరూ తమ భేదాభిప్రాయాలు పక్కనబెట్టి కలసికట్టుగా పనిచేయాలన్నారు.సజ్జనశక్తి సంఘటితమై పరస్పర సమన్వయ సహకారాలను అందించుకోవాలన్నారు.మన పవిత్ర మాతృభూమిని మళ్ళీ "విశ్వగురు" స్థానంలో ప్రతిష్ఠించడానికి,యావత్ దేశం సన్నద్ధం కావాలన్నారు.మనమందరము మన శక్తియుక్తులను దీనికై ధారపోయాలని,మాతృమూర్తులు,సోదర సోదరీమణులందరూ ఈ జాతీయకార్యంలో తమ తమ ఆసక్తిని, సామర్థ్యాన్ని బట్టి సముచిత పాత్ర పోషించాలన్నారు.భారతమాత జగన్నాథ రథాన్ని లాగటానికి అందరూ తమ శక్తులను జతచేసి కలిసి నడవాలన్నారు.ఈ కార్యక్రమం ప్రతి ఇంటి నుండి ప్రారంభం కావాలనే లక్ష్యంతో గృహ సంపర్క అభియాన్ ద్వారా దేశ వ్యాప్తంగా గడప గడపకు కరపత్రం తో పాటు డోర్ స్టిక్కర్ ఇవ్వాలని పెద్దలు కార్యాచరణ చేసారు.తదనుగుణంగా దేశ వ్యాప్తంగా గృహ సంపర్క్ అభియాన్ ప్రారంభం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుందరగిరి ఉప మండల కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజ



కార్యక్రమం అనంతరం ప్రతి ఇంటికి కరపత్రం, డోర్ స్టిక్కర్ పంపిణి సుందరగిరి ఉప మండలంలో ఉన్న 5గ్రామాలు మిగితా పల్లెల్లో ప్రారంభం అయ్యిందన్నారు.ఇట్టి మహోత్తరమైన కార్యంలో ప్రజలు,దేశ భక్తులు,హిందూ బంధువులు అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైడిపెల్లి శ్రీనివాస్, పెండ్యం కిసాన్,గిరావేణి పోచయ్య,కాశవేణి రమేష్, మేడబోయిన శరత్ బొల్లబత్తిని రాజు, దేవేందర్, బొల్లబత్తిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పీసిసి అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆగ్రోస్ చైర్మన్

**బాన్సువాడ నవంబర్ 23 (జనం సాక్షి) :** హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజుని సన్మానించారు అనంతరం రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించి అధ్యక్షులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలేక్, మాజీ ఎంపీపీ ఎజాస్,మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, యువజన కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు అందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 జనరల్,5 ఎస్సీ, 8 బిసి సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు

**సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :** రానున్న సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండలంలోని 27 గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్లలో జనరల్ కు14, ఎస్సీ 5, బిసి 8 గాకరయ్యాయి. ఇందులో జనరల్ కు సంబంధించి 14 ఉండడం గమనార్హం.

## 17గ్రామాల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

(బిసి మహిళ), చిగురుమామిడి (బిసి మహిళ), ఇందుర్తి (బిసి జనరల్),లంబాడి పల్లె (జనరల్), నవాబుపేట (బిసి మహిళ),పీచుపల్లి (జనరల్).నాన్ రిజర్వ్డ్ గ్రామాలు గాగిరెడ్డిపల్లె (మహిళ),గునుకులపల్లె (జనరల్), కొండాపూర్ (జనరల్), ఓగులాపూర్ (మహిళ),రామంచ (జనరల్),సుందరగిరి (మహిళ)గా రిజర్వేషన్లను కేటాయించారు.అయితే రిజర్వేషన్ల ప్రకటనతో గ్రామాల్లో రాజకీయ చర్చలు మరోసారి ఊపందుకున్నాయి. ఆశావహ అభ్యర్థులు తమ లెక్కలు వేసుకుంటూ ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు.





## సత్యసాయిబాబా బోధనలు దేశంలోనే
# ప్రజాధారణ పొందాయి
## ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 23 (జనంసాక్షి) :** పుట్టపర్తి సత్యసాయిబాబా బోధనలు దేశంలోనే ఎంతో ప్రజాధారణ పొందాయని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆదివారం సాయిబాబా శతజయంతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పతాకావిష్కరణ చేసి జ్యోతి ప్రజ్వలన, గాయత్రి హెూమం, సహస్రనామార్చన నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో కేక్ కట్ చేసి సాయిబాబా తన భక్తులతో చాలా సన్నిహితంగా ఉంటారని, అతను తన భక్తుల సమస్యలను విని, వారికి పరిష్కారం అందిస్తారని గుర్తు చేశారు. అతని ఆధ్యాత్మిక బోధనలు చాలా సరళంగా ఉంటాయని. అతను మానవులందరిలోనూ దేవుడిని చూడమని చెప్పారని, అతను మానవ సేవను దేవుడి సేవలు చేయాలన్నారు. మానవులందరికీ ప్రేమ, కరుణ, సహనం పెంచుకోవాలని చెప్పారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు చాలా ప్రజాదరణ పొందాయని, భక్తులు అతనిని దేవుడిగా భావిస్తారన్నారు. నిరుపేదలకు 100దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం నామసంకీర్తన, సాంస్కృతిక కార్యక్రమాలు, డోలారోహణ, బాలవికాస్ విద్యార్థులకు బహుమతి ప్రధానం, మంగళహారతి గావించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ నూక రమేష్, సానా రామకృష్ణారెడ్డి, అమ్మనగంటి శ్రీనివాస్, బుగ్గాజీ, సదాశివరెడ్డి, లింగమూర్తి, కిష్టయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతిలోనే చట్టాల మార్పిడి
## బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 23 (జనంసాక్షి) :** భారత ప్రభుత్వం 49 చట్టాలను, 4 చట్టాలుగా మార్చడం ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా కార్మిక హక్కులను పరిరక్షించే విధంగా, పరిశ్రమల ప్రగతికి దేశ అభివృద్ధికి ఆదర్శంగా ఉన్నాయని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పారిశ్రామిక వివాదాల చట్టంకార్మిక సంఘాల చట్టం పారిశ్రామిక కార్మికుల స్థాయి నిబంధనలు (స్టాండింగు ఆర్డర్స్) చట్టం, ఇలా 3 పాత చట్టాలను ఒకటిగా చేశారు. ఆ కొత్త చట్టమే పారిశ్రామిక సంబంధాల వృత్తి భద్రత, ఏకీకృత పాత చట్టాలు ఫ్యాక్టరీల చట్టం, గనుల చట్టం, డాక్ కార్మికుల చట్టం, ఇలా మొత్తం 13పాత చట్టాలను కలిపారని తెలిపినారు. కొత్త చట్టాలు మొత్తం 170 రంగాలకు వర్తిస్తాయని తెలిపారు. మోడీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కొన్ని యూనియన్లు పని గట్టుకుని చట్టాల మార్పిడి వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పురోగతి దేశ అభివృద్ధి తదితర అంశాలను పారదర్శకంగా ఆదర్శవంతమైన చట్టాలుగా ఉన్నాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు పొన్నమనేని వేణుగోపాలరావు, మాదాసి రవీందర్, వడ్డేపల్లి కుమారస్వామి,గట్టు శ్రీనివాస్, నీలం రవి, అబ్బో శివాజీ, ధరావత్ లింగం నాయక్, దాసరి శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

# హన్మాజీపేటలో ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ

**వేములవాడ(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట,బొల్లారం, గ్రామాలలో ఆదివారం రోజు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ?ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ చీరల పంపిణీని చేశారు. మహిళలకు



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గౌరవంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ?ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్రవంతి హరి నందన్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కాతం శారద తదితరులు పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువయ్యేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా గోపూజ, ధ్వజారోహణం

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 23 (జనంసాక్షి) :** శ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి రోజు ఆదివారం ఉదయం గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ దీపస్థాపన, సుబ్రహ్మణ్య మూలవిరాట్‌లకు ఫల నంచామృతాభిషేకాలు, ధ్వజారోహణం, హెూమం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు, స్వాములు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్‌రెడ్డి, గురుస్వామి అద్దెంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్‌పాండే, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నూతన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :**
కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వైద్యుల అంజన్ కుమార్ ను కాంగ్రెస్ అధిష్టానం నియమించిన సందర్భంగా కరీంనగర్ పట్టణంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైద్యుల అంజన్ కుమార్ ను ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పడిశెట్టి భూమయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవి ఇస్తారని ఇదే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ బత్తిని కన్నయ్య గౌడ్, వీర దేవేందర్ పటేల్, అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ ఉద్యమ కారుని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**సదా శివనగర్ నవంబర్ 23 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు సుంకరి ప్రభులింగం అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ అనసూయ రమేష్ పరామర్శించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత మూడు రోజుల క్రితం ఇంటికి చేరుకున్న ప్రభు లింగాన్ని ఆయన ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు ఆయన కూతురు సప్నకు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తమకు తెలియజేయాలని అవసరమైతే బారాస పెద్ద నాయకుల దృష్టికి తీసుకెళ్లి సాయం సహకారాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## స్థానిక సంస్థల ఎలక్షన్‌లే లక్ష్యం

### మండల యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్

**గంభీరావుపేట నవంబర్ 23 (జనంసాక్షి):**
స్థానిక సంస్థ ఎలక్షన్లలో బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా మండల యూత్ విభాగం పనిచేస్తుంది మహిళలలో, రైతు లలో వృద్ధులలో క్షేత్ర స్థాయి లో మంచి పేరు ఉన్న బి ఆర్ ఎస్ ని అధికారం లోకి తీసుకొస్తామని యూత్ సమావేశం లో నిర్ణహించుకున్నారు యూత్ నాయకులు లే బిఆర్ఎస్ చిగురించే పట్టుకొమ్మలని మండల యూత్ అధ్యక్షులు రత్నాకర్ అన్నారు.కార్యక్రమం లో వివిధ గ్రామ యూత్ నాయకులు సుమన్ సందీప్ దిలీప్ వెంకటేష్ శంకర్ రమేష్ బాలకృష్ణ శ్రీమాన్ నాగరాజు జిల స్వామి మరియు వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బిచ్కుంద జుక్కల్ నవంబర్ (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఆదివారం నాడు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఐకేపీ సంఘాల మహిళలు అధికారులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి, మహిళలు అన్ని రంగాలలో పురుషులకు సమానంగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేస్తుందని విండో చైర్మన్ శివానంద్ మరియు కాంగ్రెస్ పార్టీ జుక్కల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ పటేల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ కోటేశ్వరులు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్, ఎంపీడీవో బి. శ్రీనివాస్, ఏపీఎం కే.గంగారాంతో పాటు కాంగ్రెస్ శ్రేణులు బొంపల్లి రాములు, సాయా గౌడ్ మరియు సంబంధిత శాఖ అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వాహనాల తనిఖీ

**ముత్తారం నవంబర్ 23(జనంసాక్షి)**
ముత్తారం మండల కేంద్రంలో స్వరస్వతి స్కూల్ వెళ్లే రహదారి వద్ద ఆదివారం ముత్తారం ఎస్సై రవికుమార్ సిబ్బందితో కలసి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపే వారి హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. వాహనాలకు పెండింగ్ చాలాన్లను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా,పత్రాలు లేని వాహనదారులకు చాలాన్లు విధించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**సదా శివనగర్ నవంబర్ 23 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సదాశివ నగర్ మండలంలోని స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ రావు గారి ఆధ్వర్యంలో 24 నవంబర్ 2025 రోజున ఉదయం 11 గంటలకు ప్రారంభించబడును. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి, ఇట్టి ప్రదర్శన ఉపయోగపడుతుందని, కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు తమ విద్యార్థులచే ఎగ్జిబిట్స్ తీసుకొచ్చి ప్రదర్శనలో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ కోరుతుంది.



## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట

### కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బిచ్కుంద నవంబర్ 23 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రోజున ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంతన్న కానుకగా గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఐకేపీ సిబ్బంది ఇందిరమ్మ చీరలు మహిళలకు పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు విఠల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగ్నా థ్ పటేల్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కోటి మంది మహిళలకు చీరలు అందించడం మహి ళల సాధికారతే లక్ష్యంగా, వారిని కోటీశ్వరు లను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశయమని, అదే దిశగా ప్రజా పాలన కోనసాగుతుందని వారన్నారు. 18 సం నిండిన ప్రతి ఆడపడుచు కు చీర అందనుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ లకు ఉచిత బస్ సర్వీస్, రేషన్ కార్డులు, ఉచిత రేషన్ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి అనేక సంక్షేమ పథకాల్ని ప్రారంభించి మహిళల ఆర్థికంగా ఎదగడానికి వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడకుండా మహిళ మంత్రులు సీతక్క, సురేఖలు తయారీ పరిశీలించారన్నారు. ఒకె రంగుతో నాణ్యతతో కూడిన చేనేత చీరలు అందించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.



కోటి మహిళలకు చేనేత చీరలు అందించే ఉద్దేశంతో పథకాన్ని ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా మున్సిపాలిటీతో పాటు గ్రామాలకు 11 వేల చీరలు అందాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రవి, మారుతి, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

- శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక..
- ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కిక్కిరిసిన దేవాలయం..



**కరీంనగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :**
తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ లో ఆదివారం రోజు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని, గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో, హెూమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీశ్రీ హరిహరపుత్ర ధర్మశాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ, మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమల ములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు, శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హెూమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**గంభీరావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిశెట్టి విజయ తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్యారెడ్డి, మాట్లాడుతూమహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆదివారం రోజు మండలంలోని రైతు వేదిక స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధుల సమక్షంలో అర్హత కలిగిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగు అని తెలిపారు. మండలంలో 15600 పైగా చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రం, అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరలు అందజేయబడతాయని తెలిపారు. ఈ చీరలను రాజన్న సిరిసిల్ల హ్యాండ్లూమ్ నూలు రంగంలోనే తయారు చేయించడం వల్ల వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్య రెడ్డి, ఏ పి ఎం, దేవరాజు,సెక్రెటరీ వినీల్ రెడ్డి, సీసీలు పరశురాములు, ఎల్లయ్య, వరలక్ష్మి, శ్యామల, అక్కపల్లి బాలయ్య, నాంపల్లి, డైరెక్ట్ ప్రభాకర్, రాజు గౌడ్, దేశెట్టి శేఖర్, మహేష్, మహిళ ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక పోరుకు సై అంటున్న యువత

**ముస్తాబాద్ నవంబర్ 23( జనం సాక్షి)**
గ్రామాలలోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలని కుతూహలంతో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం రాత్రి వచ్చిన రిజర్వేషన్ లో భాగంగా ప్రతి గ్రామంలో ఎన్నికల సందడి మొదలైంది. ఏ హెూటల్ లో చూసిన, ఎ వాడకు చూసిన. గ్రూపులు గ్రూపులుగా ఏర్పడి నేను పొడిచేస్తా నేను పోటీ చేస్తా సర్పంచికి అని ఇప్పుడే చర్చించుకుంటున్నారు. ఇప్పటినుండి మొదలవుతున్న తీర్థం, గ్రామ యువత ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలలో యువకులు రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు ఈసారి జరిగే ఎన్నికల్లో ఎక్కువమంది యువకులు పోటీ చేసేందుకు బలపడుతున్నారు చాలామంది యువకులు డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగం ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థలు పోటీచేయాలని ఆలోచన చేస్తున్నారు. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయాల్లో రాణించాలని ఆశ పడుతున్నారు. రాజకీయ పార్టీలు సైతం యువత రాజకీయంలోని రావాలని పిలుపు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీంతో 25 నుంచి 40 సంవత్సరాల మధ్య యువకులు ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి ఆసక్తి కనబడుతున్నారు. యువకులు రాజకీయాల్లోని వస్తే 30 సంవత్సరాల పాటు స్థానికంగా ఉండి పార్టీలను పట్టుకొని ఉంటారని రాజకీయ పార్టీలలో ఆలోచన ఈసారి రాజకీయ పార్టీలు స్థానిక ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలు యువతకు పార్టీ టిక్కెట్లు ఇచ్చి పోటీలో ఉండే అవకాశం ఉంది. యువకులు పరిషత్ ఎన్నికల అయిన ఎంపిటిసి జెడ్పిటిసి సర్పంచి అవకాశాలను ఈ ఎన్నికల్లో సర్పంచి, వార్డు సభ్యులు స్థానాలకు పోటీ చేసేందుకు యువత సమాయత్తమవుతున్నారు ఈ ఈసారి జరగబోయే సర్పంచి మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ ,బిఆర్ఎస్, బిజెపి, ప్రధాన రాజకీయ పార్టీలలో యువతకు ఏ పార్టీ అవకాశం ఎక్కువ కల్పిస్తుంది అనేది ఆసక్తిగా మారింది ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దప వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయాల్లో రాణించాలని ఆశ పడుతున్న యువతి, యువకులు..



## ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకుంటే గజ సింగవరం గ్రామాభివృద్ధికి రూ. 10లక్షలు విరాళం ఇస్తా దుంపటి ఎలేందర్...

**గంభీరావుపేట నవంబర్ 23 (జనం సాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ.10 లక్షలు విరాళంగా ఇస్తానని యువకుడు దుంపటి ఎల్లెందర్ తెలిపారు. గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన యువ నాయకుడు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి గ్రామాభి వృద్ధి లక్ష్యంగా ప్రజలకు సేవ చేస్తానని గ్రామ ప్రజలు అందరూ కలిసి తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాభివృద్ధికి రూ.10 లక్షలు విరాళం ఇస్తానని ఆదివారం తెలిపారు. గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఇది కేవలం ఎన్నికల కోసం కాదని గ్రామం మీద ఉన్న మమకారంతో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆలోచనతో, ఈ నిర్ణయం తీసుకున్నానని, అనవసరంగా ఎన్నిక లలో ఖర్చు పెట్టడం ఎందుకని నేను పుట్టిన గ్రామం సేవ కొరకు అభివృద్ధి చెందుతుందని అనుకుంటున్నానని గ్రామ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని దుంపటి యలంధర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడికి

# ఆత్మీయ సన్మానం



**రాయికల్ నవంబర్ 23(జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రకటించిన జిల్లా కమిటీ అధ్యక్షుల్లో భాగంగా జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గీయుడైన గాజంగి నందయ్య నియమితులయ్యారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఇందిరా భవన్‌లో నందయ్యను ఘనంగా సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నందయ్యకు రాయికల్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల బొకేలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధ్యక్షుడి నియామకంపై సంతోషం వ్యక్తం చేసి పార్టీ బలపడేందుకు నందయ్య నాయకత్వం కీలకమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పిటిసి గోపి మాధవి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,కొయ్యేడి మహిపాల్, హనుమాన్ ఆలయ చైర్మన్ లు దాసరి గంగాధర్, నాయకులు కోడి పెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,మండ రమేష్, కోసరి మహేష్, కాటిపల్లి రాజశేఖర్,హరీష్ రావు,బొమ్మ కంటి నవీన్,కిరణ్,బత్తిని నాగరాజు,సుధీర్, జలపతి,శివ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని కమ్యూనిస్టులంతా ఏకంకావాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా దేశంలో వంద సంవత్సరాలుగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి), అర్జీ-వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక కుటుంబాల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మావోయిస్టులు ఆయుదాలను వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చి కమ్యూనిస్టుల పునరేకేకరణకు కృషి చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కాగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారు పేరుతో వందలాది మందిని చంపుతున్న సుప్రీంకోర్టు సుమోటోగా కేసును స్వీకరించడం లేదని అన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల అభ్యున్నతికి వంద సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సింగరేణిలో 1942లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ని ఏర్పాటు చేసి అనేక కార్మిక హక్కుల కోసం ఎఐటియుసి పోరాటాలు నిర్వహించిందని అన్నారు. శేషగిరిరావు, మఖ్దూం మోహియోద్దీన్, సర్వదేవబట్ల రామనాథం, నల్లమల్ల గిరిప్రసాద్, మనుబోతుల కొమరయ్య, విఠల్‌రావు లాంటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు యూనియన్‌ను స్థాపించి కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని, భాస్కరరావు, కత్తుల కొమురయ్య, చంద దుర్గయ్య, పి. నరసయ్య, వి.టి.అబ్రహం లాంటి కార్మిక నాయకులు ప్రాణ త్యాగం చేశారని, త్యాగాల చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి తప్ప మరొకటి లేదని ఆయన తెలిపారు. యూనియన్ శ్రేణులంతా పార్టీలో మమేకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు బిజెపి లాంటి మతోన్మాద పార్టీలు మతోన్మాదాన్ని ముందు పెట్టి అభ్యుదయ వాదులందరినీ లేకుండా చేస్తుందని బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. గోదావరిఖనిలో వంద కుటుంబాలకు సన్మానం చేసి కమ్యూనిస్టు కుటుంబాలుగా తీర్చిదిద్దిన స్థానిక నేతలను ఆయన అభినందించారు. రాబోయే కాలంలో కమ్యూనిస్టు పార్టీని పారిశ్రామిక ప్రాంతంలో బలోపేతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి మాత్రమే సాధించిందని మరిన్ని కార్మికుల హక్కుల సాధన నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు దేశ వ్యాప్తంగానే కాకుండా 42 దేశాల నుంచి ప్రతినిథులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎగిరే జండా ఎర్ర జెండా మాత్రమేనని సుదీర్ఘ త్యాగాలు కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సింగరేణి లో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగ రీత్యా గోదావరిఖనికి వచ్చి స్థిరపడ్డ కార్మిక కుటుంబాల ఐక్యత కోసం ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరంగా ఉందని, ఇంట్లో ఉన్న మహిళల ప్రోత్సాహంతోనే వివిధ రంగాల్లో పురుషులు రాణిస్తున్నారని, మగ వారితో పాటు ఆడవారు కూడా పార్టీ, యూనియన్ అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఎన్నడు లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు ఈ సమ్మేళనంలో పాల్గొనడాన్ని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజు, కన్నం లక్ష్మినారాయణ, కందుకూరి రాజారత్నం, మోటపలుకుల రమేశ్, రంగు శ్రీను, మడికొండ ఓదెమ్మ, ఆసాల రమ, విజయలక్ష్మి, ప్రీతం, సూర్య, ఎం.ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, డప్పు రాజు, జూల మోహన్ తదితరులు విప్లవ గేయాలు ఆలపించారు.

# బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యారామ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డీసీపి పుల్ల కరుణాకర్ స్థానంలో సీఐడీ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న భూక్యా రామ్‌రెడ్డి డీసీపీగా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లికి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020లో ఐపీఎస్ హెూదా సాధించారు. డీసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లలో, సీఐల వద్ద, ఏసీపీలను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసుకు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించేవారిని మరియు నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



# నాలుగు లేబర్ కోడ్స్‌పై అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఇటీవల అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎలక్ట్రికల్ రాజ్‌కుమార్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ సేఫ్టీ మైనింగ్ ప్రేమ్‌కుమార్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ సేఫ్టీ మెకానికల్ వివిధ యూనియన్ ప్రతినిదులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్స్, మహిళా ఉద్యోగులతో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న 29 చట్టాలను కొత్త నాలుగు లేబర్ కోడ్స్‌గా ఈనెల 21న నవంబర్ నుండి అమలుపై అవగాహన కల్పించారు. అందరికీ ఉపయోగకరమైన మార్గదర్శకాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉద్యోగ వ్యవస్థ కోసం, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త కోడ్స్ సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం అత్యంత అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో బీఎంఎస్ మినహా అన్ని సంఘాలు కొత్త లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2,3, ఏపీఏ అధికారులు, ఉద్యోగులు, యునియన్ నాయకులు (ఎఐటియుసి, ఐయన్‌టియుసి, టిజిబికేయస్, సిఐటియు, బియంయస్, జియల్‌బికేయస్), సియంఓఐఏ, కాంట్రాక్టు సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి జిల్లా డీసీపీ భూక్యా రామ్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యారామ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. డీసీపి పుల్ల కరుణాకర్ స్థానంలో సీఐడీ విభాగంలో ఎస్పీగా పనిచేస్తున్న భూక్యా రామ్‌రెడ్డి డీసీపీగా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లికి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020లో ఐపీఎస్ హెూదా సాధించారు. డీసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లలో, సీఐల వద్ద, ఏసీపీలను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసుకు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించేవారిని మరియు నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

